క్లుప్తంగా

అంబేడ్కర్ ఆశయాలు కొనసాగించే వారికే ఓటేయాలి

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలను కొనసాగించే వారికే ఈ ఎన్నికల్లో ఓటు వేయాలని మాల మహానాడు మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ మంచా నాగమల్లేశ్వరి పిలుపునిచ్చారు. విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎన్నికల సమీపిస్తున్న వేళ కొందరు దళితులపై ప్రేమగా నటిస్తారన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాలకు వాడుకొని వదిలేస్తారన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు దళితులంటే చులకన అన్నారు. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే దళితులను అవమానించారని గుర్తుకు చేశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విజయవాడ నగరం నడిబొడ్డులో 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు చేసి దళితుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టారన్నారు. వైఎస్ జగన్ తన పాలనలో అంబేడ్కర్ ఆశయాలను కొనసాగించారన్నారు. దళితులంతా వైఎస్సార్ సీపీకి అండగా నిలవాలని తెలిపారు.

పాదచారులకు మజ్జిగ పంపిణీ



మధురానగర్(విజయవాడసెంట్రల్): దుర్గాపురం బీఆర్టీఎస్ రోడ్డులో బుధవారం హెల్పింగ్ టు గెదర్ 2009 గ్రూప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యాన పాదచారులకు మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ డెప్యూటీ గవర్నర్ బి.వసంతకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు షఫీవుల్లా, నాగమల్లేశ్వరి, హేమంతరావు, ఫణి తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సినీ సంగీత విభావరి



విజయవాడకల్చరల్: గీతాంజలి మ్యూజిక్స్ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా గాంధీనగర్‌లోని హనుమంతరాయ గ్రంథాలయంలో బుధవారం నిర్వహించిన సినీ సంగీత విభావరి ఆకట్టుకుంది. డాక్టర్ జయంతి చక్రవర్తి, డాక్టర్ దామోదర గణపతిరావు ఆధ్వర్యంలో గాయనీ గాయకులు సుశీల్ కుమార్, వెంకటేశ్వరరావు, భారతి, సౌజన్య, రూపశ్రీ భక్తి గీతాలతో పాటు పలు తెలుగు, హిందీ చిత్ర గీతాలను ఆలపించారు. సంస్థ వ్యవస్థాపకుడు జయంతి చక్రవర్తి సంస్థ భవిష్యత్ లక్ష్యాలను వివరించారు. డాక్టర్ దామోదర గణపతిరావు మాట్లాడుతూ.. సంస్థ ద్వారా నూతన గాయనీ గాయకులకు వేదిక కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో వివిధ సంస్థల ప్రతినిధులు పరచూరి విజయలక్ష్మి, ప్రసూనా రామన్, బి.వీ రఘభద్రరావు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): అజిత్ సింగ్‌నగర్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో వార్షిక తనిఖీ, మరమ్మతుల నేపథ్యంలో సింగ్‌నగర్ 58వ డివిజన్‌లో గురువారం ఉదయం 8 నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో విభాగం ఈఈ బీవీ సుధాకర్ ఓ ప్రకటనలో తెలిపారు. తమ్మిన దుర్గారావునగర్ 11 కేవీ ఫీడరు పరిధిలోని న్యూరాజరాజేశ్వరీపేటకు వెళ్లే దారి, చలసాని అపార్ట్‌మెంట్స్ రోడ్డు, జిమ్ రోడ్డు, మంజునాథ అపార్ట్‌మెంట్స్, సన్ సిటీ కాలనీ, జయమ్మ కంటి హాస్పిటల్ రోడ్, అమెరికన్ హాస్పిటల్ మెయిన్ రోడ్డు, నూజివీడు రోడ్డు పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. ఆయా ప్రాంతాల్లోని వినియోగదారులంతా గమనించి తమకు సహకరించాలని ఆయన కోరారు.

అలరించిన కూచిపూడి నృత్యాలు



మధురానగర్(విజయవాడసెంట్రల్): దేవీనగర్ శ్రీ కోదండ రామాలయంలో బుధవారం సాయంత్రం శ్రీ రామ నవమి వేడుకల్లో భాగంగా చిన్నారులు ప్రదర్శించిన కూచిపూడి నృత్యాలు ఆహుతులను అలరించాయి. జంగం విజయకుమార్ శిష్యబృందం భక్తి కీర్తనలకు అనుగుణంగా చేసిన నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. చిన్నారుల నృత్య ప్రదర్శన చక్కటి హావభావాలతో ఆద్యంతం ఉత్సాహంగా సాగింది. పెద్ద సంఖ్యలో భక్తులు, కళాభిమానులు పాల్గొని చిన్నారుల ప్రదర్శనలను తిలకించారు. కార్యక్రమాలను ఆలయకమిటీ అధ్యక్షుడు కాటూరి వీరరాజు, కార్యదర్శి గంగిశెట్టి సాంబశివరావు, కె.సాంబశివరావు, డి.రామారావు పర్యవేక్షించారు.

కల్యాణం.. కమనీయం

విజయవాడ నగర వ్యాప్తంగా శ్రీరామ నవమి వేడుకలు బుధవారం వైభవంగా జరిగాయి. ఆలయాలు, చలువ పందిళ్లలో శ్రీ సీతారాముల కల్యాణోత్సవాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయాలు భక్తులతో పోటెత్తాయి. రామ నామ కీర్తనలతో ఆలయాలు మార్మోగాయి. దీంతో నగరంలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది.

- వైభవంగా శ్రీరామ నవమి వేడుకలు
- ఆలయాల్లో కనులపండువగా కల్యాణోత్సవాలు
- రామ నామ కీర్తనలతో మార్మోగిన ఆలయాలు
- నగరంలో వెల్లివిరిసిన ఆధ్యాత్మిక శోభ



మధురానగర్‌లో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే వెలంపల్లి, కార్పొరేటర్ లక్ష్మీపతి, నాయకులు

మధురానగర్(విజయవాడసెంట్రల్): సీతారాముల కల్యాణోత్సవాలు కనులపండువగా జరిగాయి. రామాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. క్యూలైన్ల ద్వారా భక్తులను దర్శనానికి పంపించారు. లోటస్ ల్యాండ్ మార్క్‌లోని ప్రసన్నాంజనేయ స్వామివారి దేవాలయంలో సీతారాముల కల్యాణం జరిగింది. కార్యక్రమంలో ఏపీ ప్రణాళికా బోర్డు ఉపాధ్యక్షుడు, ఎమ్మెల్యే మల్లాది విష్ణు ముఖ్య అతిథిగా పాల్గొని పూజలు చేశారు. ప్రజలందరూ సీతారాముల ఆశీస్సులతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని

కలెక్టరేట్‌లో వేడుకలు



కలెక్టరేట్‌లో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్ ఢిల్లీరావు, సిబ్బంది

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): శ్రీ రామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టరేట్‌లో ప్రత్యేక వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు, డీఆర్వో వి.శ్రీనివాసరావు, కలెక్టరేట్ వివిధ సెక్షన్ల అధికారులతో కలిసి పాల్గొన్నారు. వేడుకల సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పాల్గొని.. వేద పండితుల ఆశీర్వచనం తీసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ సంప్రదాయబద్ధంగా నిర్వహించిన శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు. వేడుకల్లో కలెక్టరేట్ ఏవో సీహెచ్ నాగలక్ష్మి, కలెక్టరేట్ ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ ఎం.దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆకాంక్షించారు. స్థానిక నాయకులు పాల్గొన్నారు. అయోధ్యనగర్ శ్రీదత్తసాయి శివకామేశ్వరీపీఠం, అయోధ్యనగర్, రామలింగేశ్వరపేట శ్రీప్రసన్నాంజనేయస్వామివారి దేవాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని పూజలు చేశారు. సీఎం జగన్ మోహన్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం అన్నదానాన్ని ప్రారంభించారు. వైఎస్సార్ సీపీ డివిజన్ ఇన్‌చార్జి గుండే సుందర్‌పాల్, నాయకులు పాల్గొన్నారు. ముత్యాలంపాడులోని శ్రీ కోదండ రామాలయంలో కళ్యాణం శాస్త్రోక్తంగా జరిగింది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. అనంతరం భక్తులకు విసనకర్రలు పంపిణీ చేశారు.

శాస్త్రోక్తంగా కల్యాణోత్సవాలు

మధురానగర్‌లోని శ్రీ కల్యాణ రామాలయం, ఇందిరా కాలనీలోని రామాలయంలో జరిగిన కల్యాణోత్సవాల్లో ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు స్థానిక కార్పొరేటర్ కొంగితల లక్ష్మీపతితో కలిసి పూజల్లో పాల్గొన్నారు. దేవీనగర్ శ్రీ కోదండ రామాలయంలో నవమి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. సీతారాముల కళ్యాణం వేదపండితుల మంత్రోచ్ఛరణలతో సంప్రదాయబద్దంగా జరిగింది. కార్యక్రమంలో కార్పొరేటర్ బి.జానారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమాలను ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు కె.వీరరాజు, జి.సాంబశివరావు పర్యవేక్షించారు. స్వయంభూ మాచవరం దాసాంజనేయస్వామివారి దేవాలయంలో సీతారాముల కల్యాణం ఘనంగా జరిగింది. కల్యాణం విశిష్టతను ఆలయ అర్చకులు వివరించారు. కార్యక్రమాలను ఆలయ కార్యనిర్వహణాధికారి నాగినేని భవాని పర్యవేక్షించారు. 31వ డివిజన్ శ్రీనగర్ కాలనీలో గుడపాటి దత్తు, సీతారామ్ ఆధ్వర్యాన నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే వెలంపల్లి పాల్గొని పూజలు చేశారు. ప్రతీ ఏటా నవమి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పెనుమత్స శిరీష, సత్యం తదితరులు పాల్గొన్నారు. భక్తులకు పానకం, వడపప్పు పంపిణీ చేశారు.

లెనిన్‌సెంటర్ సాయిబాబా మందిరంలో..

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): బీసెంట్ రోడ్డులో నవమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. శ్రీరాముని పూజించేందుకు భక్తులు పోటెత్తారు. లెనిన్ సెంటర్‌లోని ఓం శ్రీషిర్డీ నాగసాయి బాబా–నాగమనసాదేవి మందిరంలో విశేష పూలంకరణతో రామదర్బార్ పటాన్ని ప్రతిష్ఠించారు. భక్తులు శ్రీసీతారాములకు పసుపు వస్త్రాలు సమర్పించారు. శ్రీరాముడికి పంచామృతం, కుంకుమ పువ్వు, పాలు, గంగాజలంతో అభిషేకం, భక్తిశ్రద్ధలతో కల్యాణం నిర్వహించారు. రామచరిత మానస్, శ్రీరామ రక్షా స్తోత్రాన్ని పఠించారు. మందిర వ్యవస్థాపక అధ్యక్షుడు సుధాస్వామి ఆధ్వర్యంలో వడపప్పు, పానకం నైవేద్యంగా సమర్పించారు.

న్యూరాజీవ్‌నగర్‌లో..

పాయకాపురం(విజయవాడరూరల్): శ్రీరామనవమి సందర్భంగా బుధవారం జరిగిన పూజా కార్యక్రమాల్లో ఏపీ ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, ఎమ్మెల్యే మల్లాది విష్ణు, మాజీ మంత్రి, ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొని స్వామి వారికి పూజలు చేశారు. న్యూరాజీవ్‌నగర్‌లోని శ్రీకోదండ రామచంద్రస్వామి దేవస్థానంలో ఎమ్మెల్యేలు స్వామి వారిని దర్శించుకొని పూజలు చేశారు. ఈ సందర్భంగా స్వామి వారికి వస్త్రాలు సమర్పించారు. అనంతరం అన్నదానం చేశారు. కంటికి గాయమైన పిమ్మట ఎమ్మెల్యే వెలంపల్లి తొలిసారిగా న్యూరాజీవ్‌నగర్ శ్రీకోదండరామచంద్ర స్వామి వారిని దర్శించుకునేందుకు రాగా డివిజన్‌లోని ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆయనను పరామర్శించారు. కార్పొరేటర్లు మోదుగుల తిరుపతమ్మ, ఉమ్మడి రమాదేవి, యరగొర్ల తిరుపతమ్మ, నాయకులు గణేష్, వెంకట్రావ్, శ్రీరాములు తదితరులు స్వామి వారిని దర్శించుకున్నారు. శ్రీకోదండరామ చంద్ర స్వామి ఆలయంలో నిర్వహించిన వేడుకల్లో ఆలయ ధర్మకర్త వాసుదేవరావు దంపతులు, నున్న



అయోధ్యనగర్ శ్రీదత్తసాయి శివకామేశ్వరీపీఠంలో

పోలీస్ స్టేషన్ సీఐ ఎస్.దుర్గాప్రసాద్ దంపతులు పీటలపై కూర్చొని కల్యాణం నిర్వహించారు. ఆలయ అర్చకుడు సీహెచ్ శివరామకృష్ణ పూజలు నిర్వహించగా, ఆలయ ట్రస్టీ అధ్యక్షుడు కె.గురవయ్య, కార్యదర్శి వెంకటేశ్వరరెడ్డి, కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

64వ డివిజన్‌లో..

శ్రీరామనవమి సందర్భంగా 64వ డివిజన్ రామాలయంలో జరిగిన పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వెలంపల్లి శ్రీనివాసరావు, మల్లాది విష్ణు పాల్గొన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ యరగొర్ల తిరుపతమ్మ, నాయకులు శ్రీరాములు, షేక్ ఇస్మాయిల్, మేడా రమేష్, కొక్కిలిగడ్డ నాని పాల్గొన్నారు.

తలంబ్రాలు సిద్ధం





పద్మావతి అనే ఇంటర్ విద్యార్థిని బియ్యం గింజలపై శ్రీరామ అని రాశారు. బీసెంట్ రోడ్డులో నిర్వహించిన వేడుకల్లో స్వామి వారి తలంబ్రాలలో వాటిని కలిపారు.
– సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ

వైభవంగా చందనోత్సవ ఊరేగింపు

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): సింగ్‌నగర్, న్యూరాజరాజేశ్వరీపేట, వాంబేకాలనీ, నందమూరి నగర్, భారతమాత మందిరం రోడ్డు, ఆంధ్రప్రభ కాలనీ పరిసర ప్రాంతాల్లో శ్రీరామనవమి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాసరావు వేడుకల్లో పాల్గొని స్వామి వార్లకు పట్టువస్త్రాలు సమర్పించడం, ప్రత్యేక పూజలు చేయడం, భక్తులకు అన్నదానాలు, పానకాలను పంపిణీ చేశారు. సింగ్‌నగర్ ఆంధ్రప్రభకాలనీలోని శ్రీషిర్డీసాయి బాబా మందిరంలో వేడుకలు ఘనంగా జరిగాయి. అభిజిత్ లగ్న పుష్కరాంశము నందు శ్రీ సీతారామ చంద్రమూర్తి స్వామి వార్ల కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా జరిపారు. సాయంత్రం చందనోత్సవ ఊరేగింపు కనులపండువగా సాగింది. అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామివార్లకు ప్రత్యేక పూజలు చేసి, తీర్థప్రసాదాలు స్వీకరించారు.



63వ డివిజన్‌లో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లాది విష్ణు



దేవీనగర్ శ్రీ కోదండ రామాలయంలో...



బీసెంట్ రోడ్డులో కల్యాణం నిర్వహిస్తున్న అర్చకుడు

ఆలయాలు కిటకిట



రామకోటిలో సీతారామ కల్యాణం నిర్వహిస్తున్న పండితులు

విజయవాడకల్చరల్: శ్రీ రామనవమి సందర్భంగా నగరంలోని పలు దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. 80 సంవత్సరాలుగా అవిచ్ఛిన్నంగా సాగుతున్న సీతారామ కల్యాణాన్ని శివరామ కృష్ణక్షేత్రంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. క్షేత్ర ధర్మాధికారి శిష్ట్లా హనుమత్ ప్రసాద్ నిర్వహణలో రుత్వికులు కల్యాణోత్సవాన్ని జరిపారు. ఆయన మాట్లాడుతూ.. 73 రోజులుగా దేవాలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్న వేడుకలు గురువారంతో ముగుస్తాయని తెలిపారు.

సాంస్కృతిక సంస్థలు ప్రజాసేవలో భాగస్వాములు కావాలి

విజయవాడకల్చరల్: సాంస్కృతిక సంస్థలు ప్రజాసేవలో భాగస్వాములు కావాలని సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. శ్రీ కృష్ణ దేవరాయ విగ్రహ కమిటీ సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో బీఆర్టీఎస్ రోడ్డులోని శ్రీ కృష్ణ దేవరాయలు విగ్రహం వద్ద బుధవారం శ్రీ రామనవమి వేడుకలు, చలివేంద్రం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు శీలం నాగేశ్వరరావు, కె.నాగేశ్వరరావు, అర్జ పాండు, బి.రామకృష్ణ, సీహెచ్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

తోటవారి వీధిలో..

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): సింగ్‌నగర్ తోటవారి వీధిలోని ఆర్‌కేఎస్ చిలకమూర్తి టవర్స్ వద్ద శ్రీరామనవమి వేడుకలు వైభవంగా జరిగాయి. కాలనీ కమిటీ పెద్దలు, దంపతుల చేతుల మీదుగా కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. వైఎస్సార్ సీపీ సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కాలనీ వాసులంతా కుటుంబ సమేతంగా వేడుకలకు హాజరయ్యారు. అనంతరం భక్తులకు పానకాలు, అన్నదానం, తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.



రాజీవ్‌నగర్‌లో స్వామివారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే వెలంపల్లి



లెనిన్ సెంటర్‌లోని షిర్డీ సాయిబాబా ఆలయంలో వేడుకలు



లోటస్ ల్యాండ్ మార్క్‌లో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే విష్ణు



ముత్యాలంపాడులో కల్యాణాన్ని తిలకిస్తున్న భక్తులు



పానకం అందజేస్తున్న ఎమ్మెల్యే విష్ణు, శీలం నాగేశ్వరరావు తదితరులు



ఆంధ్రప్రభకాలనీ షిర్డీ సాయిబాబా మందిరంలో..



మాచవరం దాసాంజనేయస్వామివారి దేవాలయంలో...



భోజనాలు వడ్డిస్తున్న ఎమ్మెల్యే వెలంపల్లి, నాయకులు



ముత్యాలంపాడు శ్రీ కోదండ రామాలయంలో...



గుండపు చలపతిరావు వీధిలో జరిగిన వేడుకల్లో పట్టు వస్త్రాలు తీసుకువస్తున్న ఎమ్మెల్యే వెలంపల్లి

హిందూ ముస్లింల ఐక్యతకు ప్రతీకగా చందనోత్సవం

మధురానగర్(విజయవాడసెంట్రల్): హిందూ ముస్లింల ఐక్యతకు ప్రతీకగా ముత్యాలంపాడు శ్రీషిర్డీసాయిబాబా మందిరంలో ప్రతి ఏటా షిర్డీలో మాదిరిగా చందనోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నామని మందిర గౌరవాధ్యక్షుడు డాక్టర్ పూనూరు గౌతంరెడ్డి అన్నారు. స్థానిక ముత్యాలంపాడు శ్రీషిర్డీసాయి బాబా మందిరంలో బుధవారం షిర్డీలో మాదిరిగా ఉదయం శ్రీరామనవమి వేడుకలు, సాయంత్రం చందనోత్సవం జరిగింది. కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని చందనోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము ప్రతి ఏటా ఆలయ కమిటీ ఆధ్వర్యాన భక్తులు, దాతల సహకారంతో షిర్డీలో మాదిరిగా ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పెద్ద సంఖ్యలో బాబా సేవకులు, హిందువులు, ముస్లింలు చందనోత్సవంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. షిర్డీ తరహాలో ప్రత్యేక వాయిద్యాలు వాయిస్తూ డప్పు వాయిద్యాలు, తీన్‌మార్ నృత్యాలతో చందనోత్సవం ముత్యాలంపాడు, సత్యనారాయణపురం వీధుల మీదుగా సాగింది. దారి పొడవునా భక్తులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు పొన్నలూరి లక్ష్మణరావు, కార్యదర్శి కుంచనపల్లి రవిశంకర్, కోశాధికారి మండలపర్తి సత్యశ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

బాబా ఆశీస్సులు అందరికీ అందాలి

షిర్డీ సాయిబాబా ఆశీస్సులు ప్రతి ఒక్కరికీ అందాలని, ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని



చందనోత్సవంలో పూనూరు గౌతంరెడ్డి, భక్తులు

వైఎస్సార్ సీపీ సెంట్రల్ నియోజకవర్గం అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక అయోధ్యనగర్ శ్రీషిర్డీసాయిబాబా మందిరంలో బుధవారం శ్రీరామనవమి, చందనోత్సవంలో వైఎస్సార్ సీపీ డివిజన్ ఇన్‌చార్జి గుండే సుందర్‌పాల్‌తో కలిసి పాల్గొన్నారు. అనంతరం పూజలు చేసి, అన్నదానాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు గొల్ల రంగారావు, వెంకటేశ్వరరెడ్డి, నాగు తదితరులు పాల్గొన్నారు.

పసుపుతోటలో..

పసుపుతోట శ్రీదత్తసాయి మందిరంలో చందనోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. బాబాకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిగాయి. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో బాబా వారిని ఉంచి మేళతాళాలు, డప్పు వాయిద్యాలతో చందనోత్సవం నిర్వహించారు. కార్యక్రమాలను మందిర వ్యవస్థాపకుడు తంగెళ్లమూడి వీరమోహనరావు పర్యవేక్షించారు.

అభివృద్ధి చేసిన వారిని ఆశీర్వదించండి

లబ్బీపేట(విజయవాడతూర్పు): రాష్ట్రంలో అభివృద్ధి పనులతో పాటు, సంక్షేమ పథకాలు అందించిన వారిని ఓటు ద్వారా ఆశీర్వదించాలని 24వ డివిజన్ కార్పొరేటర్ కుక్కల అనిత కోరారు. వైఎస్సార్ సీపీ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శ్రీనివాస్(నాని), శాసన సభ అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాసరావుల విజయాన్ని కాంక్షిస్తూ అనిత గిరిపురం, న్యూ గిరిపురంలో బుధవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అనిత గత ఐదేళ్లలో ఆ ప్రాంతంలో చేసిన అభివృద్ధిని వివరించడంతో పాటు అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. సంక్షేమ పథకాలు నిరంతరాయంగా కొనసాగాలంటే మళ్లీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి రావాల్సిన అవసరాన్ని ప్రజలకు తెలిపారు. గతంలో టీడీపీ ప్రభుత్వం 14 ఏళ్లు అధికారంలో ఉండని, ఎలాంటి పథకాలు అమలు చేయని విషయాన్ని ప్రజలకు గుర్తు చేశారు. చంద్రబాబు ప్రజలను మోసం చేసేందుకు మాయదారి హామీలు ఇస్తున్నారని చెప్పారు. పార్టీ నాయకులు కొమ్ము చంటి, కుక్కల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



గిరిపురంలో ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ కుక్కల అనిత, నాయకులు

లేబర్‌కాలనీ గ్రౌండ్‌లో ఎగ్జిబిషన్ ప్రారంభం



భవానీపురం(విజయవాడపశ్చిమ): గొల్లపూడి బైపాస్ రోడ్ పక్కన, సితార సెంటర్ సమీపంలోని విద్యాధరపురం లేబర్‌కాలనీ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన సమ్మర్ స్పెషల్ ఎగ్జిబిషన్‌ను బుధవారం సాయంత్రం నిర్వాహకులు గరిమెళ్ల విద్యాశ్రీ, నానయ్య చౌదరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జైపూర్ పింక్ ప్యాలెస్ నమూనా ముఖద్వారంతో ఎంతో ఆకర్షణీయంగా ఈ ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశామని చెప్పారు. వేసవి కాలంలో పిల్లలు, పెద్దలకు సాయంత్రం సమయంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆటవిడుపుగా ఉంటుందని తెలిపారు. ప్రతి రోజు సాయంత్రం 6 గంటల నుంచి 10 గంటల వరకు ఉండే ఈ ఎగ్జిబిషన్‌లో జైంట్ వీల్, మేరి కొలంబస్, బ్రేక్ డాన్స్, డ్రాగన్ ట్రైన్, ఇండియన్ టోరా టోరా, ఇటాలియన్ ఐటమ్స్ వంటి ప్రత్యేకమైన ఆట వస్తువులు ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే బెడ్ షీట్స్, బెంగాలీ కాటన్ శారీస్, లక్నో శారీస్, నైటీస్, హ్యాండ్లూమ్స్, హ్యాండీక్రాఫ్ట్స్ స్టాల్స్‌తో పాటు అనేక రకాల ఫుడ్ స్టాల్స్‌కూడా ఎగ్జిబిషన్‌లో ఉన్నాయని వివరించారు. ప్రతి రోజూ సాయంత్రం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై సాంస్కృతిక ప్రదర్శనలు జరుగుతాయని తెలిపారు. ఈ సందర్భంగా నాట్యాచార్యులు సప్పా శివకుమార్ శిష్య బృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్యం అలరించింది.